క్లుప్తంగా

రైతుల కోసం గోవిందనామ సంకీర్తన

వెల్దుర్తి: రైతులు బాగుండాలని కోరుతూ స్థానిక జర్నలిస్టు కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శనివారం గోవిందనామ స్మరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.5లక్షల సార్లు స్వామి నామ సంకీర్తన చేసి, ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు హరిసింహానాయుడు, గ్రంథాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయిప్రసాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ వెంకట్‌నాయుడు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవాలయానికి స్థలం విరాళం



స్థలానికి సంబంధించిన పత్రాలను అందజేస్తున్న దాతలు

మద్దికెర : మండలపరిధిలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథస్వామి దేవాలయానికి అదే గ్రామానికి చెందిన ఈడిదగ లాలెమ్మ, చిన్నరంగయ్య, ఈడిగ వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, వీరాంజనేయులు, కుమారుడు సుధీర్ కుటుంబం 3 సెంట్లు, నాగన్న కుమారుడు ఈడిగ నరసన్న అనే భక్తుడు సెంటు స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పత్రాలను శనివారం ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డిలకు అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం స్థలాలు ఇవ్వడానికి దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సభ్యులు లక్ష్మిరెడ్డి, సిబ్బంది రఘు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుహాసిని

మద్దికెర : స్థానిక పంచాయతీలో విధులు నిర్వహించే 63 మంది పంచాయతీ కార్మికులకు శనివారం జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ సుహాసిని చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఏడాది పాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించిన కార్మికులకు దసరా పండుగ సందర్భంగా దుస్తులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రమీలమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

నందవరం : మండలంలోని గురజాల గ్రామానికి చెందిన కురవ రాముడు(45) కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఎస్‌ఐ తిమ్మయ్య, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు .. గురజాల గ్రామానికి చెందిన కురవ రాముడు వర్షాలు లేక పంటలు దెబ్బతీనడం, పెట్టుబడులకు తీసుకున్న అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపం చెంది ఈనెల 19న పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం రాత్రి మృత్యువాత పడ్డాడు. శనివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతిడికి భార్య తాయమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతిడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

కరువు మండలంగా ప్రకటించాలి

నందవరం : నందవరం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రగౌడ్, సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్‌ఐ జెర్మియాకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ..వర్షా భావ పరిస్థితులతో రైతులు సాగు చేసిన మిరప, పత్తి, మొక్కజొన్న, జొన్న, కొర్ర, వేరుశనగ, కంది తదితర పంటలు పూర్తిగా దెబ్బతీన్నాయన్నారు. సాగు చేసిన పంటలకు పెట్టుబడులు సైతం రాక రైతులు అప్పుల్లో కూరకపోయ్యారన్నారు. ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు బాలరాజు, రంగప్ప, మోషన్న, చంద్ర, షరీఫ్ పాల్గొన్నారు.

31న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

ఎమ్మిగనూరుటౌన్: ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈనెల 31న కార్మికులు ఘనంగా జరుపుకోవాలని, ప్రతి కార్మిక సంఘ కార్యాలయాలను వేడుకలకు సిద్ధం చేసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్నగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు. అనంతరం సోమేశ్వర్ టాకీస్ సర్కిల్ ఆటో స్టాండ్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా వీరేష్, ఆంజినేయులు, కార్యదర్శిగా విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా వీరేష్, క్రాంతికుమార్, కోశాధికారిగా రమేష్‌లను ఎన్నుకున్నారు.

భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



రామతీర్థంలో చండీదేవి అలంకారం,



మద్దికెరలో రాజరాజేశ్వరీ అలంకరణలో అమ్మవారు,



ఎమ్మిగనూరులో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి





ఆలూరులో కాత్యాయనిగా, మహాలక్ష్మీ దేవీగా





తుగ్గలిలో లలితా త్రిపురసుందరిగా పత్తికొండలో దుర్గాదేవిగా,

ఎమ్మిగనూరుటౌన్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో అలరించాయి. స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘ పెద్దలు ఎమ్మెల్యేను సత్కరించి ఫలప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు సుబ్రహ్మణ్యం, తారా రాజశేఖర్ పాల్గొన్నారు.

తుగ్గలి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తుగ్గలి రామాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన దుర్గామాత, సుంకులమ్మ ఆలయంలో సుంకులమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అమ్మవారు లలిత త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఎస్‌ఐ మల్లికార్జున, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పరి: శరన్నవరాత్రి పూజాల్లో భాగంగా శనివారం ఆస్పరి సమీపంలోని రామతీర్థంలో వెలసిన పంచముఖి గాయత్రీమాత చండీదేవి ఆలంకారం, ఆస్పరిలో ని పార్వతీ దేవి, కన్యకా పరమేశ్వరీ మాత రా జరాజేశ్వరీ దేవి ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

పత్తికొండ రూరల్ : దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పత్తికొండలోని శ్రీకన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు శ్రీకాంత్ ఆచారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మద్దికెర : శనివారం రంగనాథుడిని సతీసమేతంగా శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని రాజరాజేశ్వరి అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం స్వామివార్లను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

ఆలూరు: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీదేవిని శనివారం ఆలయక అర్చకులు నరేంద్రశాస్త్రీ కాత్యాయనిదేవిగా అలంకరించారు.

నందవరం : మండలంలోని సోమలగూడూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రత్యేకాలంకరణలో మహాలక్ష్మీదేవిగా భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పురోహితులు శ్రీధర్‌స్వామి, భక్తులు అమ్మవారికి రూ.500, రూ.100, రూ.20, రూ.10 నోట్లు, రుపాయి నాణేలతో ప్రత్యేకాలంకరణ గావించారు.

కృష్ణగిరి : మండల పరిధిలోని కటారుకొండలో దుర్గామాత అమ్మవారికి భక్తులు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు మహిసాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఆర్డీఓ మోహన్‌దాస్‌కు ఘనంగా వీడ్కోలు



ఆర్డీఓ మోహన్‌దాస్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

పత్తికొండ రూరల్ : బదిలీపై వెళ్తున్న పత్తికొండ రెవెన్యూ డివిజనల్ అధికారి మోహన్‌దాస్‌కు రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద వీడ్కోలు సభకు డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్‌ఓలు, సిబ్బంది హాజరై మోహన్‌దాస్‌కు శాలువా, పూలమాలలతో సత్కరించారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిన తరువాత తొలి ఆర్డీఓగా వచ్చి అంకిత భావంతో సేవలందించి ఉద్యోగులు, ప్రజల మన్ననలు పొందారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, పనిచేసిన చోట బాధ్యతాయుతమైన సేవలందించి అందరి ఆదరాభిమానాలు సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు విష్ణుప్రసాద్, వెంకటేశ్‌నాయక్, రాజేశ్వరి, నిత్యానందరాజు, మల్లికార్జున, రవి, రామాంజినేయులు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

పల్లెలకు నాణ్యమైన విద్యుత్

హొళగుంద : పల్లెలకు వ్యవసాయం, గృహ వినియోగానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఇతర సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఆలూరు ట్రాన్స్ కో ఏడీఈ నాగేంద్రప్రసాద్ అన్నారు. శనివారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, విద్యుత్ శాఖాధికారులతో కలిసి కోగిలతోట శివారులో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ కోగిలతోటలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రూ.3 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఆ గ్రామానికి చెందిన యాట గుడ్డయ్య అనే రైతు సబ్ స్టేషన్ ఏర్పాటుకు ఎకరా భూమిని విరాళంగా ఇవ్వడంతో పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ సబ్ స్టేషన్‌లో మూడు ఫీడర్‌లు కలపడం వల్ల పరిసరలోని 11 గ్రామాల రైతులకు, ప్రజలకు విద్యుత్ సరఫరలో ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు ఈశా, శేషప్ప, యాట నాగప్ప, వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, గుడ్డయ్య, సింగిల్‌విండో చైర్మన్ మల్లికార్జున, ఎంపీటీసీ మల్లికార్జున, ఎస్కే గిరి తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న విద్యుత్ శాఖాధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజారక్షణే పోలీసు కర్తవ్యం



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

పత్తికొండ రూరల్ : ప్రజారక్షణే పోలీసు కర్తవ్యమని డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పత్తికొండ పోలీసు స్టేషన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా డీఎస్పీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది అమరవీరులకు జోహార్లు అర్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సీఐ మురళీమోహన్, ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, గోపాల్ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళి

నందవరం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. సీఐ మోహన్‌రెడ్డి నేతృత్వంలో ముందుగా దివంగత ఐపీఎస్ ఉమేశ్‌చంద్ర చిత్రపటానికి నివాళులర్పించారు. సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమరవీరులను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిమయ్య, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు వెలకట్టలేనివి

తుగ్గలి : సమాజంలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని ఎస్‌ఐ మల్లికార్జున అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం తుగ్గలి పోలీస్ స్టేషన్‌లో అమరవీరులకు నివాళులర్పించారు.

ఉపాధి సిబ్బందికి రూ.15 వేలు జరిమానా

హొళగుంద: మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా విధుల్లో నిర్లక్ష్యం, పనులు చేపట్టడంలో అలసత్వం వహించిన సిబ్బందికి జిల్లా అధికారులు రూ.15 వేలు జరిమానా విధించారు. శనివారం హొళగుందలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ విజిలెన్స్ సెల్ ఆఫీసర్ లోకేశ్వర, ఏపీడీ పక్కీరప్ప ఇతర అధికారుల సమక్షంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ జరిగింది. సభలో గ్రామ పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు (డీఆర్పీ)లు సేకరించిన వివరాలను చదివి వినిపించారు. ఈ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్‌ల చేత రూ.15 వేలు జరిమానా గాను రూ.5,844ను రికవరీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ భక్తవత్సలం, శ్రీనివాసులు, ఎస్‌ఆర్‌పీ తరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి

ఆచారం పేరుతో దుర్మార్గాలకు పాల్పడొద్దు

- సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఆలూరు: ఆచారం పేరుతో దుర్మార్గాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ హెచ్చరించారు. దేవరగట్టు బన్నీ ఉత్సవాలకు సంబంధించి శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ రామాంజనేయులు సమక్షంలో వివిధ మండలాలకు చెందిన అధికారులు, గట్టులో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆచారం, సంప్రదాయాల ప్రకారంగా ఉత్సవాలను నిర్వహించుకునేలా చూడాలన్నారు. హింసకు పాల్పడి భయభ్రాంతులకు గురయ్యేలా ప్రవర్తిస్తే సీసీ పుటేజీల ఆధారంగా ఆనవాళ్లు సేకరించి కేసులను నమోదు చేస్తామన్నారు. ఈనెల 24న రాత్రి జరిగే బన్నీ (కర్రల సమరానికి) రింగులు కర్రలుతో రాకుండా చూడాలని ఆదేశించారు. ఉత్సవాలు ముగిసేవరకూ రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో పత్తికొండ ఆర్డీఓ ఎం.మోహన్‌దాస్, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ ఈఈ సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

బాధ్యతగా వ్యవహరించండి

హొళగుంద: బాధ్యతగా విధులు నిర్వహించి ఈ నెల 24న రాత్రి జరిగే దేవరగట్టు 'బన్నీ' ఉత్సవాలను విజయవంతం చేసుకుందామని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన పత్తికొండ ఆర్‌డీఓ మోహన్‌దాస్, డీఎస్పీ శ్రీనివాసరెడ్డితో కలిసి దేవరగట్టులో పర్యటించారు. ఈ మేరకు గట్టులో ఉత్సవాల నిర్వహణ పనులను పరిశీలించి అవసరమైన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. వాహనాల పార్కింగ్ స్థలం, తాగునీరు, హెల్త్ క్యాంప్, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమరాలు, బారికెడ్ల ఏర్పాటు, పారిశుద్ధ్యం లోపించకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖలధికారులకు సూచించారు. వారి వెంట ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, హొళగుంద ఎస్‌ఐ శ్రీనివాసులు, తహసీల్దారు హుసేన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



దేవరగట్టులో పర్యటిస్తున్న ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

బన్ని ఉత్సవంలో అల్లర్లకు పాల్పడితే సహించం



మాట్లాడుతున్న పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

హొళగుంద: ఈ నెల 24న జరిగే దేవరగట్టు దసరా బన్ని ఉత్సవంలో అల్లర్లకు పాల్పడితే సహించమని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు మహిళలతో పాటు గ్రామపెద్దలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. శనివారం రాత్రి నెరణికి గ్రామంలో దసరా బన్ని ఉత్సవంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఉత్సవంలో నాటుసారా సేవించడం వల్ల కర్రలు, అగ్గి కాగడాలు తగిలి గాయాల పాలవుతారని చెప్పారు. కక్షలు, కార్పణ్యాలకు పోకుండ అందరూ కలిసిమెలిసి, ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఉత్సవంలో అల్లర్లకు పాల్పడే వారిని గుర్తించడానికి భారీ వెలుతూరు కలిగిన లైట్లు, వందలాది సీసీ కెమరాలతో పాటు డ్రోన్ కెమరాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు రింగు కట్టెలకు స్వస్తి పలికి, రక్తపాతం జరగకుండ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లోనూ మెరుగైన వైద్యం

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
- రోగులకు 14 రకాల వైద్య పరీక్షలు
- ఉచితంగా మందుల పంపిణీ

హాలహర్వి : పేదల ఆరోగ్యంపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, మారుమూల గ్రామాల్లో సైతం మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని జెడ్పీటీసీ లింగప్ప అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన వైద్యశిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. సీనియర్ వైద్యులు తిమ్మన్న, మన్సూర్‌వలీ రోగులకు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఆదినారాయణ, సూపర్‌వైజర్ అబ్రహాం, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మాచాపురంలో 200 మందికి వైద్య పరీక్షలు

దేవనకొండ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే 'జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు అరుణ్‌జ్యోతి, విజయభాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని మాచాపురం గ్రామంలో జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 200 మందికి పైగా రోగులు వైద్య చికిత్సలు చేయించుకున్నట్లు చెప్పారు.

ఆస్పరి: మండలంలోని జొహరాపురం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 420మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ మారుతి కుమార్ తెలిపారు. డాక్టర్లు గీతావాణి, కల్పన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నెల్లూరప్ప, పంచాయతీ కార్యదర్శి జంప్లానాయక్ పాల్గొన్నారు.



నర్సాపురం వైద్య శిబిరంలో మందులందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కృష్ణారెడ్డి, వైద్యాధికారులు

ఆలూరు రూరల్: మండలంలోని మనేకుర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శనివారం ఎంపీపీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో 421 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వాహిద్, సుస్మిత, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికి ఆరోగ్యం

కృష్ణగిరి : ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని వైద్యాధికారి ప్రదీప్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కటారుకొండలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 332 మంది వైద్య సేవలు పొందారు.

వెల్దుర్తి: మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 482 మంది వైద్య సేవలందుకున్నారు. రామళ్లకోట, గోవర్ధనగిరి వైద్యాధికారులు డాక్టర్ భువనతేజ, శ్రీధర్‌రెడ్డి, కర్నూలు స్పెషలిస్టులు భరత్, అన్నపూర్ణ, ఆప్తాలిస్టు

గోనెగండ్ల: మండలంలోని పెద్దనేలటూర్ సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు రంగ రవళి, అపర్ణ, హిలాహి, హర్షద్‌లు గ్రామస్తులు 271మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమన్న, పంచాయతీ కార్యదర్శి నరసమ్మ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కందనాతి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ఏహెచ్ ఎమ్మిగనూరు ఆధ్వర్యంలో సురక్ష క్యాంప్‌ను డాక్టర్లు నిర్వహించారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్ల కోసం సిఫారసు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈవోఆర్డీ విజయలక్ష్మీ, డాక్టర్లు అపర్ణ, సాయికిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జొహరాపురంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు



పెద్దనేలటూర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం



కందనాతిలో మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



మాచాపురంలో కంటి అద్దాలను అందజేస్తున్న వైద్యురాలు అరుణజ్యోతి



మనేకుర్తి గ్రామ హెల్త్ క్యాంపులో వైద్య పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రోగులు



కటారుకొండలో మందులు అందజేస్తున్న దృశ్యం

బీమా సాయం అందజేత

మద్దికెర : మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని గిడ్డయ్య వీధిలో ధనియాల ఉమాశంకర్ అనే వ్యక్తి మృతి చెందడంతో శనివారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలు జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ సుహాసిని, ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి మృతుడి భార్య రేవతికి అందజేశారు. మిగతా సొమ్ము నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆంజనేయులు, ఎంపీటీసీ ఆంజనేయులు ఉన్నారు.

వైకుంఠం లలితమ్మకు ప్రముఖుల నివాళి

చిప్పగిరి: బెల్దోణ సొసైటీ అధ్యక్షుడు మాజీ వైకుంఠం నిరంజన్ ప్రసాద్ తల్లి వైకుంఠం లలితమ్మ (80) అనారోగ్యం కారణంగా శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి జయరాం శనివారం మృత దేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జెడ్పీటీసీ విరుపాక్షి, ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జూటూరు మారయ్య తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాల హద్దు రాళ్లు తొలగింపు



తొలగించిన రాళ్లు

మద్దికెర : ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన స్థలంలో శనివారం కొంత మంది హద్దు రాళ్లను తొలగించారు. మండల కేంద్రమైన మద్దికెరలోని గుంత కల్లు రహదారిలో వున్న సర్వే నెంబర్ 454 లో 4.20 సెంట్లను 185 పట్టాలు తయారు చేసి, కొంతమంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఇంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో సూచిక రాళ్లను తొలగించడంతో స్థలాల హద్దులు ఎక్కడివరకు ఉన్నాయో తెలియక లబ్ధిదారులు అయోమయం పడుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు వెళ్లి పరిశీలించారు. గతంలో కూడా ఇదే విధంగా చేయడంతో అధికారులు మరోసారి రాళ్ల పాతారు. ఈవిషయంపై తహసీల్దార్ నాగభూషణంను వివరణ కోరగా రాళ్ల తొలగించిన విషయం మా దృష్టికి వచ్చిందని, వెంటనే పాతేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ముందు ఎవరైనా ఇలా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రక్త దానం ప్రాణాలు కాపాడుతుంది



రక్తదానం చేస్తున్న యువకులు

మద్దికెర : రక్తదానం మరొకరి ప్రాణాలు కాపాడుతుందని మద్దికెర ఎస్‌ఐ రిజ్వాన్ మహమ్మద్ అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 2003 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 మంది ఆపద్బాంధవ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు చొక్కా సునిల్ కుమార్ పాల్గొన్నారు.

మాదాసి కురవ గర్జనను జయప్రదం చేయండి

హొళగుంద: ఈ నెల 10న ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించే మాదాసి కురవ గర్జనను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు ఎల్లార్తి పెద్ద దర్గన్న, గర్జప్ప తదితరులు పిలుపునిచ్చారు. శనివారం వారు హొళగుందలో కురువ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాదాసి కురువ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, బీరప్ప ఆలయంలో పూజలు చూసే పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగ గొరువయ్యలను కళాకారులుగా గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు డాక్టర్ రామంజిని, చంద్రశేఖర్, మల్లయ్య, గోపాల్ పాల్గొన్నారు.